RNI: TELTEL12215

https://youtube.com/@UstudioTV
https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు

జాతీయ తెలుగు దినపత్రిక

www.prabhathasuryudu.com

WANTED

ప్రభాత సూర్యుడు
www.prabhathasuryudu.com

రిపోర్టర్స్ కావలెను

తెలుగు పత్రికారంగ చరిత్రలో ఒక కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టి సమకాలీన అంశాలను సంక్షిప్తంగా అందిస్తూ... ప్రజాదరణ పొందుతున్న ప్రభాత సూర్యుడు జాతీయ దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా ఇన్‌ఛార్జీలు, నియోజకవర్గాలు, మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను.

కనీస విద్యార్హత, సమకాలీన సమస్యలపై అవగాహన.. తెలుగు భాషపై ప్రావీణ్యం కలిగిన అభ్యర్థులు సంప్రదించాలెను. అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును

prabhathasuryudueditor@gmail.com
https://youtube.com/@UstudioTV

94940 54338

RANGAREDDY, EDITION : 01, VOLUME :161 EDITOR:CHERUKU UPENDAR, DATE : THURSDAY 26 OCTOBER 2023 PAGES:4, RATE: Rs.5/-

రంగారెడ్డి సంపుటి : 01 సంచిక : 161 ఎడిటర్ : చెరుకు ఉపేందర్ తేదీ : గురువారం 26 అక్టోబర్ 2023 పేజీలు : 4 వెల : 5/-

## ప్రాంతీయ వాదాన్ని కూకటి వేళ్లతో పెకిలించివేయాలి

### ప్రధానమంత్రి నరేంద్ర మోడీ



న్యూఢిల్లీ - ప్రభాత సూర్యుడు

కులతత్వాన్ని, ప్రాంతీయవాదాన్ని సమాజం నుంచి కూకటివేళ్లతో పెకిలించిపారేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపునిచ్చారు. దేశంలోని ప్రతి చెడుపై దేశభక్తి సాధించిన విజయానికి గుర్తుగా ఈ దసరా పండుగ ఉండాలని ఆయన ఆకాంక్షించారు. న్యూఢిల్లీలోని ద్వారకాలో మంగళవారం జరిగిన దసరా ఉత్సవాల్లో పెద్ద సంఖ్యలో పాల్గొన్న ప్రజలను ఉద్దేశించి మోడీ ప్రసంగించారు. శతాబ్దాల ఎదురుచూపుల తర్వాత అయోధ్యలో రామమందిరం నిర్మాణం జరుగుతుండటం ప్రజల అదృష్టమని ఆయన చెప్పుకొచ్చారు. త్వరలోనే మందిరం పూర్తవుతుందని, ఇది ప్రజల సహనానికి దక్కిన విజయమని మోడీ చెప్పారు.

మిగతా 2లో




## గజ్వేల్ పోరు గరం గరం

- ఇద్దరూ రాజకీయంగా సమవుజ్జీలే
- కేసీఆర్‌పై పోటీ చేస్తున్న రాష్ట్ర మాజీ మంత్రి ఈటల రాజేందర్
- గజ్వేల్‌లో ఏ పార్టీ అభ్యర్థి గెలిస్తే ఆ పార్టీ ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పడుతుందన్న సెంటిమెంట్
- రాష్ట్ర రాజకీయాల్లో ఒక్కసారిగా హాట్‌టాపిక్
- సీఎం కేసీఆర్‌కు ఈటల రాజేందర్ గట్టి పోటీని ఇవ్వడం ఖాయం

మెదక్- ప్రభాత సూర్యుడు

ఇద్దరూ రాజకీయంగా సమవుజ్జీలే. ప్రజలను తమ ప్రసంగాలతో కదిలించగల సత్తా ఉన్నవారే.. ఇద్దరిలో రాజకీయ నేపథ్యం వేరువేరుగా ఉన్నప్పటికీ స్వతహాగా ఎదిగిన వారే. అలాంటి ఆ నాయకులు ఇప్పుడు తెలంగాణ ఎన్నికల్లో పోటీపడుతున్నారు. ఇది పోటీ అనేకంటే ఇద్దరు వ్యక్తుల మధ్య వైరం అనుకోవచ్చు. ఇంతకీ ఎవరు ఆ వ్యక్తులు? వారి పోటీని మరో దుబ్బాక లాగా రాజకీయ విశ్లేషకులు ఎందుకు భావిస్తున్నారు. క్యాబినెట్ నుంచి అత్యంత అవమానకర రీతిలో తనను బర్తరఫ్ చేశారన్న కసితో, హుజూరాబాద్ ఉప ఎన్నికలో తనను ఓడించడానికి అధికార బలాన్ని, ధనబలాన్ని ప్రయోగించారన్న ఆగ్రహంతో రగిలిపోతూ.. కేసీఆర్‌పై పోటీ చేస్తానని చెబుతూ వస్తున్న రాష్ట్ర మాజీ మంత్రి ఈటల రాజేందర్ నిజమయ్యాయి. ఈటల మాటలకు విలువనిస్తూ భారతీయ జనతా పార్టీ అధిష్ఠానం ఆయనకు హుజూరాబాద్‌తో పాటు గజ్వేల్ అభ్యర్థిత్వాన్ని కూడా ఖరారు చేసింది. దీంతో.. గజ్వేల్ పోరు గరంగరంగా మారింది. ఎందుకంటే గజ్వేల్ నియోజకవర్గంతో ఈటల రాజేందర్‌కు 30 ఏళ్ల అనుబంధం ఉంది. 1994 నుంచి గజ్వేల్ నియోజకవర్గంలోని వర్గల్ మండలం శాఖారం, మల్లారెడ్డిపల్లి గ్రామాల్లో పౌల్ట్రీ వ్యాపారం చేస్తూ అక్కడి ప్రజలతో సత్సంబంధాలు ఏర్పర్చుకున్నారాయన. గజ్వేల్, వర్గల్, ములుగు మండలాలకు

మిగతా 2లో

## కేసీఆర్ షెడ్యూల్.. బిజీ బిజీ



హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

దసరా విరామం తర్వాత నవంబర్ 30న జరగనున్న శాసనసభ ఎన్నికల ప్రచారాన్ని అధికార బీఆర్ఎస్ అధ్యక్షుడు, తెలంగాణ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు అక్టోబర్ 26న తిరిగి ప్రారంభించనున్నారు. ముందుగా అనుకున్నట్లుగా కాకుండా ఎన్నికల ప్రచారం షెడ్యూల్‌లో స్వల్ప మార్పు చోటు చేసుకున్నది. నూతన షెడ్యూల్ ప్రకారం ఈ నెల 26న అచ్చంపేట, వనపర్తి, మునుగోడులో నిర్వహించే సభల్లో సీఎం పాల్గొననున్నారు. 27న పాలేరు, మహబూబాబాద్, వర్ధన్నపేటల్లో సీఎం కేసీఆర్ సభలు జరగనున్నాయి. మిగతా సభలు యథావిధిగా జరుగనున్నాయి. ముందు నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం 26వ

మిగతా 2లో

## కేసీఆర్ మళ్లీ గెలిస్తే.. జాబ్ క్యాలెండర్ అమలు

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీ రామారావు



హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు: కేసీఆర్‌ను మూడోసారి గెలిపిస్తే తాము కచ్చితంగా జాబ్ క్యాలెండర్‌ను అమలు చేస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీ రామారావు అన్నారు. ఒక్క అవకాశం ఇవ్వమంటున్న కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. కొంతమంది పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ నేతలు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ... కేసీఆర్ ఇచ్చే ఇరవై నాలుగు గంటల విద్యుత్ కావాలా?

మిగతా 2లో

## ఢిల్లీకి పవన్- కిషన్



హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

జనసేన చీఫ్ పవన్ కల్యాణ్, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్ ప్రత్యేక విమానంలో ఢిల్లీ వెళ్లారు. రెండు పార్టీల మధ్య పొత్తుల అంశంపై పార్టీ హైకమాండ్ తో చర్చలు జరిపే అవకాశం ఉంది. తెలంగాణలో జనసేనతో పొత్తులు పెట్టుకుని పోటీ చేయాలని బీజేపీ నిర్ణయించుకుంది. గత వారం.. హైదరాబాద్ లో పవన్ కల్యాణ్ నివాసంలో కిషన్ రెడ్డి, లక్ష్మణ్ సమావేశం అయ్యారు. ఆ తర్వాత ఈ అంశంపై హైకమాండ్ తోనూ చర్చలు జరిపారు. తాజాగా జనసేనకు కేటాయించే స్థానాలను ఖరారు చేసే అవకాశం ఉంది. జనసేన పార్టీ 32 స్థానాల్లో పోటీ చేయాలనుకుంటోందని ఆ జాబితాను పవన్ కల్యాణ్ విడుదల చేశారు. అయితే బీజేపీ నేతలు కిషన్ రెడ్డి, లక్ష్మణ్ వ్చచి చర్చలు జరిపినప్పుడు.. పోటీ చేయకుండా పూర్తి స్థాయిలో మద్దతు ఇవ్వాలన్న అంశాన్ని

మిగతా 2లో

## నేడు కాంగ్రెస్ తుది జాబితా..!



న్యూఢిల్లీ - ప్రభాత సూర్యుడు

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు అభ్యర్థులను ఖరారు చేసేందుకు కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ (సిఇసి) భేటీ కానుంది. మొత్తం 119 అసెంబ్లీ స్థానాలు ఉండగా... ఈ నెల 15న 55 మంది అభ్యర్థులతో కాంగ్రెస్ తొలి జాబితా విడుదల చేసింది. మిగిలిన 64 స్థానాలకు అభ్యర్థుల ఖరారుపై ఇటీవల రెండుసార్లు భేటీ అయిన స్క్రీనింగ్ కమిటీ అభ్యర్థుల ప్రతిపాదనలకు సిద్ధం చేసింది. ఇందులో వామపక్ష పార్టీలతో పొత్తు, వారికి కేటాయించే నాలుగు సీట్లు, మిగిలిన 60 స్థానాలపై స్పష్టత వచ్చినట్టుగా తెలుస్తోంది. అయితే ఆ ప్రతిపాదనలను బుధవారం ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే, అగ్రనేత రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్, ఇతర నేతల సమక్షంలో జరిగే సీఈసీలో చర్చించి, ఆమోదించనున్నారు. అనంతరం తుది జాబితా విడుదల కానుంది. ఒకవేళ బుధవారం సమావేశం ముగియడం ఆలస్యం అయితే, గురువారం సీఈసీ ఆమోదించిన అభ్యర్థుల జాబితా విడుదల చేయనున్నారు. కాగా రాష్ట్రంలో ఉమ్మడి నల్గొండ, ఉమ్మడి నిజామాబాద్, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలకు చెందిన పలువురు నేతలు నేడు కాంగ్రెస్‌లో చేరనున్నట్లు సమాచారం. కొత్తగా పార్టీలో చేరే వీరి కోసం 4-5 స్థానాలను కేటాయించనున్నట్లు తెలిసింది. ఇందుకోసం స్క్రీనింగ్ కమిటీ రూపొందించిన తుది జాబితాలో స్వల్ప మార్పులు, చేర్పులు జరుగ నున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

## మళ్లీ కాంగ్రెస్ బస్సు యాత్ర



హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతున్నాయి. దీంతో ప్రధాన పార్టీలన్నీ వ్యూహాలకు పదునుపెడుతున్నాయి. ఎలాగైనా అధికారంలోకి రావాలని ప్రయత్నిస్తున్న కాంగ్రెస్ పార్టీ దూకుడు పెంచింది. ప్రజను ఆకట్టుకునేందుకు ఆరు హామీలను ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ.. తొలివిడతలో 55 మంది అభ్యర్థులను ప్రకటించింది. ఆ తర్వాత.. ఎన్నికల సంగ్రామంలో ఆపార్టీ అగ్రనేతలే రంగంలోకి దిగారు. తొలివిడత ప్రచారంలో భాగంగా రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ

మిగతా 2లో

## ప్రాంతీయ వాదాన్ని కూకటి వేళ్లతో పెకిలించివేయాలి

(మొదటి పేజీ తరువాయి)

చంద్రయాన్ విజయవంతం కావడం, నూతన పార్లమెంటు భవన సముదాయాన్ని ప్రారంభించుకోవడం, మహిళా రిజర్వేషన్ చట్టాన్ని తీసుకురావడం వంటి అనేక అభివృద్ధికర విజయాలను భారత్ ఈ ఏడాది సాధించిందని మోడీ తెలిపారు. దేశంలోని ప్రతి ఒక్కరూ అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి సాధించినట్లు అవుతుందని పేర్కొన్నారు. సామాజిక ఆర్థిక హోదా పెంపొందేలా కనీసం ఒక పేద కుటుంబానికి సహాయం పడటంతో సహా పది ప్రతీనలు ప్రతి పౌరుడు తీసుకోవాలని ఆయన కోరారు. నీటిని పొదుపు చేద్దాం, డిజిటల్ లావాదేవీలు, స్థానిక ఉత్పత్తులను ప్రోత్సహిద్దాం, పనిలో నైపుణ్యాన్ని పెంచుకుందాం, దేశీయ పర్యాటక రంగాన్ని ప్రోత్సహిద్దాం, తృణధాన్యాలను విరివిగా వినియోగిద్దాం వంటి ప్రతీనలను కూడా ప్రధాని ప్రజలతో చేయించారు. చిన్నరాష్ట్రాలతోనే అభివృద్ధి సాధ్యమంటూ ప్రాంతీయవాదాన్ని పెంచిపోషించే బిజెపి పార్టీలో అగ్రనాయకుడిగా ఉంటూ నిత్యం కులాల మధ్య చిచ్చురాజేసే భావజాలంతో అంటకాగే మోడీ ఇలాంటి నీతులు చెప్పడం విడ్డూరమని వ్యాఖ్యలు వినిపించాయి.

## కేసీఆర్ మళ్లీ గెలిస్తే.. జాబ్ క్యాలెండర్ అమలు

(మొదటి పేజీ తరువాయి)

రేవంత్ రెడ్డి చెప్పిన మూడు గంటల విద్యుత్ కావాలా? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్‌ను తెలంగాణ ప్రజలు తమ ఇంటి పార్టీగా భావిస్తున్నారన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఒక్కో సమస్యను పరిష్కరిస్తూ వస్తున్నామన్నారు. విద్యుత్, నీళ్లు... ఇలా ఒక్కో అంశాన్ని పరిష్కరిస్తు న్నామన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో ఉమ్మడి కరీంనగర్ జిల్లా పచ్చగా మారిందన్నారు. రైతు బంధు కింద రైతుల ఖాతాల్లో రూ.73వేల కోట్లు జమ చేశామన్నారు. తాము మళ్లీ అధికారంలోకి వచ్చాక జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని, తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం ఇస్తామని చెప్పారు. కేసీఆర్ భరోసా కింద పదిహేను కార్యక్రమాలు కొత్తగా చేపడతామన్నారు.

## మళ్లీ కాంగ్రెస్ బస్సు యాత్ర

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ బస్సు యాత్రకు శ్రీకారం చుట్టారు. ములుగు సహా మొత్తం 8 నియోజకవర్గాల్లో రాహుల్ గాంధీ మొత్తం మూడు రోజులు పర్యటించారు. ఈ సందర్భంగా సింగరేణి కార్మికులు, రైతులు, మహిళలతో భేటీ అయ్యారు. రాహుల్ గాంధీ యాత్ర అనంతరం కాంగ్రెస్ లో ఫుల్ జోష్ నెలకొంది. ఈ క్రమంలో రాహుల్ రెండో విడత యాత్ర షెడ్యూల్ కూడా రెడీ అయింది. ఈనెల 28నుంచి కాంగ్రెస్ రెండో విడత బస్సు యాత్ర ప్రారంభం కానుంది. రాహుల్, ప్రియాంకతోపాటు ఈసారి సిద్ధరామయ్య కూడా హాజరుకానున్నారు. 28, 29 తేదీల్లో కర్నాటక సీఎం సిద్ధరామయ్య ప్రచారం చేస్తారు. 30, 31 తేదీల్లో ప్రియాంక గాంధీ బస్సు యాత్రలో పాల్గొననున్నారు. నవంబర్ 1 నుంచి 5 వరకు రాహుల్‌గాంధీ బస్సు యాత్ర నిర్వహించనున్నారు. రాహుల్ రెండో విడత బస్సు యాత్ర.. నాలుగు ఉమ్మడి జిల్లాల్లో బస్సు యాత్ర సాగేలా టీపీసీసీ ప్లాన్ చేసింది. మహబూబ్‌నగర్, మెదక్, రంగారెడ్డి, నల్గొండ జిల్లాల్లో రాహుల్ పర్యటించేలా ప్లాన్ చేశారు. ఇదిలాఉంటే.. కాంగ్రెస్ పార్టీ రెండో విడత అభ్యర్థుల ప్రకటనపై ఉత్కంఠ నెలకొంది. వామపక్షాలతో పొత్తు విషయంపై తుది దశ చర్చలు జరగుతున్నాయి. సీపీఐ, సీపీఎం సీట్లు ఫిక్స్ అయిన మరుక్షణమే కాంగ్రెస్ రెండో జాబితాను అధిష్టానం ప్రకటించనుంది. మిగతా సీట్లలో అభ్యర్థులందరినీ ఒకేసారి కాంగ్రెస్ పార్టీ ప్రకటించనుంది.

## ఢిల్లీకి పవన్- కిషన్

(మొదటి పేజీ తరువాయి)

ప్రస్తావించారు. కానీ.. తెలంగాణలో కనీసం 30 స్థానాల్లో పోటీ చేయకపోతే, జనసేన పార్టీ కార్యకర్తల మనోధైర్యం దెబ్బతింటుందని పవన్ కల్యాణ్ బీజేపీ నేతలకు వివరించారు. బిజెపి అగ్రనేతల అభ్యర్థన మేరకు గతంలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో జనసేన పోటీ చేయకుండా ఉండి బిజెపి అభ్యర్థులకు ప్రచారం చేసేందుకు కృషి చేసిందని గుర్తు చేశారు. ఈ సారి అలాంటి పరిస్థితి లేదన్నారు. పవన్ కల్యాణ్ తో జరిగిన చర్చల వివరాలను కిషన్ రెడ్డి ఇప్పటికే హైకమాండ్ కు వివరించారు. దీంతో జనసేనకు పన్నెండు స్థానాలు కేటాయిస్తారని ఢిల్లీలో వర్గాలు చెబుతున్నాయి. సోషల్ మీడియాలో ఏ ఏ స్థానాలు కేటాయిస్తారన్న అంశంపైనా చర్చ ఓ జాబితా సర్క్యులేట్ అయింది. కానీ అది నిజం కాదని బీజేపీ వర్గాలు చెబుతున్నాయి. పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని జనసేన పార్టీ ఎన్డీయేలో భాగంగా కొనసాగుతోంది. కానీ కలిసి పోటీ చేసే విషయంలో మాత్రం ఇటీవలి కాలం వరకూ వారు చర్చించలేదు. ఎన్నికల షెడ్యూల్ వచ్చిన తర్వాతనే.. జనసేన మద్దతు తీసుకోవడం లేదా.. కలసి పోటీ చేయడంపై బీజేపీ నిర్ణయం తీసుకుంది. తెలంగాణలోని కూకట్‌పల్లి, ఎల్‌బీ నగర్, నాగర్‌కర్నూల్, వైరా, ఖమ్మం, మునుగోడు, కుత్బుల్లా లాపూర్, శేరిలింగంపల్లి, పటాన్‌చెరు, సనత్‌నగర్, కొత్తగూడెం, ఉప్పల్, అశ్వరావుపేట, పాలకుర్తి, స్టేషన్ ఘన్ పూర్, హుస్నాబాద్, రామగుండం, జగిత్యాల, నకిరేకల్, హుజూర్ నగర్, మంథని, కోదాడ, సత్తుపల్లి, వరంగల్ వెస్ట్, వరంగల్ తూర్పు, మల్కాజిగిరి, ఖానాపూర్, మేడ్చల్, పాలేరు, ఇల్లందు, మధిర, నర్సంపేటతో సహా మొత్తం 32 అసెంబ్లీ నియోజకవర్గాల్లో జనసేన పోటీ చేస్తుందని ఈ నెల ప్రారంభంలో జనసేన ప్రకటించింది. వీటిలో చాలా నియోజకవర్గాలకు బీజేపీకి బలమైన అభ్యర్థులు ఉన్నారు. అందుకే జనసేనతో పొత్తు కుదిరితే బీజేపీ ఇచ్చే సీట్లపైనా ఆసక్తి ఏర్పడింది.

# గజ్వేల్ పోరు గరంగరం

(మొదటి పేజీ తరువాయి)

చెందిన పలువురు బడా నాయకులతోనూ ఆయనకు సంబంధాలు ఉన్నాయి. 2002లో సిద్దిపేట జిల్లా గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మునిసిపాలిటీ పరిధిలోని ప్రజ్ఞాపూర్ శ్రీ పార్థివేశ్వరాలయంలోనే ఆయన బీఆర్ఎస్ సభ్యత్వం తీసుకుని పార్టీలో చేరారు. ఈ క్రమంలోనే ఆయనకు కేసీఆర్‌తో సాన్నిహిత్యం ఏర్పడింది. తెలంగాణ ఉద్యమంలో ఇద్దరూ కలిసి పనిచేశారు. కానీ, ఇప్పుడు వారిద్దరి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితి ఉండడంతో.. కేసీఆర్‌ను ఓడించాలని ఈటల సంకల్పించారు. ఇందుకు అనుగుణంగా ఇటీవల పలు దఫాలుగా గజ్వేల్‌కు చెందిన తన సన్నిహితులతో ఆయన చర్చించినట్లు తెలుస్తున్నది. గజ్వేల్ నుంచి పోటీచేస్తే విజయం సాధించే అవకాశాలు ఉన్నాయని తన వ్యక్తిగత సర్వేలో తేలడంతోనే ఈటల ఆ నియోజకవర్గంపై ఫోకస్ చేసినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే ఆయన పదిరోజుల క్రితం ఒకసారి, వారం రోజుల క్రితం మరోసారి.. కేసీఆర్‌పై తాను పోటీ చేయడం తథ్యమని తేల్చిచెప్పారు. సీఎం కేసీఆర్‌పై పోటీచేసి ఓడిస్తే.. రాష్ట్ర



రాజకీయాల్లో తనకు తిరుగుండదని ఈటల భావిస్తున్నట్టు సమాచారం. అంతేకాక.. గజ్వేల్‌లో ఏ పార్టీ అభ్యర్థి గెలిస్తే ఆ పార్టీ ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పడుతుందన్న సెంటిమెంట్ కూడా ఈటల పోటీకి కారణంగా తెలుస్తోంది. గజ్వేల్‌లో గత రెండుసార్లు ముఖ్యమంత్రి కేసీఆర్‌పై పోటీచేసిన వంటేరు ప్రతాప్ రెడ్డి బీఆర్ఎస్ లో చేరిపోవడం.. కాంగ్రెస్ పార్టీ ఈసారి తన అభ్యర్థిగా తూంకుంట నర్సారెడ్డిని ప్రకటించడంతో ఈ దఫా ఎన్నికల్లో కేసీఆర్ విజయం నల్లేరు మీద నడకే బీఆర్ఎస్ నాయకులు భావించారు. సీఎం కేసీఆర్, నర్సారెడ్డి మధ్య పోటీ నామమాత్రమేనని భావించారు. కానీ, ఈటల రంగప్రవేశంతో గజ్వేల్ నియోజకవర్గం రాష్ట్ర రాజకీయాల్లో ఒక్కసారిగా హాట్‌టాపిక్‌గా మారిందని చెప్పవచ్చు. ఇటీవల బీఆర్ఎస్ కు చెందిన పలువురు నాయకులు అసంతృప్త రాగం అందుకుని ప్రత్యేక సమావేశాలను ఏర్పాటు చేయడం, యువత బీజేపీ వైపు ఆసక్తిగా చూస్తుండడంతో.. సీఎం కేసీఆర్‌కు ఈటల రాజేందర్ గట్టి పోటీని ఇవ్వడం ఖాయంగా కనిపిస్తున్నది. గజ్వేల్ నియోజకవర్గం ఒకప్పుడు కాంగ్రెస్ కంచుకోటగా ఉండేది. 1957లో ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థి జేబీ ముత్యాలరావు గెలుపొందగా, 1967, 1972, 1978, 1989, 2004, 2009 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులే విజయం సాధించారు. 2014లో కేసీఆర్ గజ్వేల్ బరిలో నిలవగా, కాంగ్రెస్ అభ్యర్థి నర్సారెడ్డి మూడోస్థానంలో నిలిచారు. 2018లో కాంగ్రెస్ తరఫున బరిలో నిలిచిన వంటేరు ప్రతా?పరెడ్డి సీఎం కేసీఆర్‌కు గట్టి పోటీని ఇచ్చినా ఓడిపోయారు.

## కేసీఆర్ షెడ్యూల్.. బిజీ బిజీ


(మొదటి పేజీ తరువాయి)

తేదీన అచ్చంపేట, నాగర్‌కర్నూలు, మునుగోడులో సభలు జరగాల్సి ఉంది. కానీ నాగర్‌కర్నూలులో జరగాల్సిన సభను వనపర్తికి మార్చారు. మరో రోజు 27వ తేదీన పాలేరు, స్టేషన్‌ఘన్‌పూర్‌లో పర్యటించాల్సి ఉండగా.. కొత్త షెడ్యూల్ ప్రకారం పాలేరు, మహబూబాబాద్, వర్ధన్నపేటకు సభలను మార్చారు.

**సీఎం కేసీఆర్ ప్రచార షెడ్యూల్ ఇదీ..**

అక్టోబర్ 29 కోదాడ, తుంగతుర్తి, ఆలేరు
అక్టోబర్ 30 జుక్కల్, బాన్సువాడ, నారాయణ్‌ఖేడ్
అక్టోబర్ 31 హుజూర్‌నగర్, మిర్యాలగూడ, దేవరకొండ
నవంబర్ 01 సత్తుపల్లి, ఇల్లెందు
నవంబర్ 02 నిర్మల్, బాల్కొండ, ధర్మపురి
నవంబర్ 03 భైంసా(ముధోల్), ఆర్మూర్, కోరుట్ల
నవంబర్ 05 కొత్తగూడెం, ఖమ్మం
నవంబర్ 06 గద్వాల్, మఖ్తల్, నారాయణపేట
నవంబర్ 07 చెన్నూరు, మంథని, పెద్దపల్లి
నవంబర్ 08 సిర్పూర్, ఆసిఫాబాద్, బెల్లంపల్లి.

## తెలంగాణలో పడిపోయిన టెంపరేచర్



**హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు :** తెలంగాణ వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో చలి తీవ్రత మొదలైపోయింది. శీతాకాలం సమీపించిన వేళ చలి వణుకు పుట్టిస్తోంది. కొన్ని ప్రాంతాల్లో అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాష్ట్ర వ్యాప్తంగా సోమవారం పలు చోట్ల రాత్రి ఉష్ణోగ్రతలు 2 డిగ్రీల నుంచి 6.2 డిగ్రీల వరకు పడిపోయాయి. ఫలితంగా రాష్ట్రంలో చలి వాతావరణం పెరిగిపోయింది. హన్మకొండ పట్టణం ఒక్కసారిగా చలికి వణికిపోయింది. అక్కడ సోమవారం రాత్రి ఏకంగా 6.2 డిగ్రీల రాత్రి ఉష్ణోగ్రత పడిపోయింది. ఇక్కడ రాత్రిపూట 22.2 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కావాల్సి ఉండగా.. సోమవారం రాత్రి 16 డిగ్రీల సెల్సియస్ నమోదైంది. రాష్ట్రవ్యాప్తంగా చాలా ప్రాంతాల్లో ఇలాంటి పరిస్థితులే కనిపిస్తున్నాయి. రాత్రి పూట కనిష్ఠ ఉష్ణోగ్రతలు పడిపోయాయి. విశ్వ నగరం హైదరాబాద్‌లో సాధారణం కన్నా 1.7 డిగ్రీల ఉష్ణోగ్రత తగ్గింది. రాజేంద్రనగర్‌లో సాధారణంగా 19 డిగ్రీలు నమోదవ్వాల్సి ఉండగా కేవలం 16.5 డిగ్రీలు నమోదైంది. ఒకే రోజు రాత్రి 2.5 డిగ్రీలు పడిపోయింది. పటాన్‌చెరులలోనూ ఇదే పరిస్థితి. సాధారణంగా 18.7 డిగ్రీలు నమోదవ్వాల్సి ఉండగా 4.1 డిగ్రీలు పడిపోయి 14.6 డిగ్రీలు నమోదైంది. మెదక్‌లో 19.4 డిగ్రీలు నమోదవ్వాల్సి ఉండగా 3.6 డిగ్రీలు పడిపోయింది. 15.8 డిగ్రీలలు నమోదైంది. ఆదిలాబాద్, రామగుండం, ఖమ్మంలలోనూ ఉష్ణోగ్రతలు స్వల్పంగా తగ్గాయి. అదిలాబాద్‌లో 19 డిగ్రీలు నమోదవ్వాల్సి ఉండగా 16.2 డిగ్రీలు నమోదైంది. 2.8 డిగ్రీల ఉష్ణోగ్రత పడిపోయింది. అలాగే రామగుండంలో 20.8 డిగ్రీలు నమోదవ్వాల్సి ఉండగా 18.6 డిగ్రీలు నమోదైంది. రామగుండంలో 20.8 డిగ్రీలకు గాను 2.2 డిగ్రీలు పడిపోయి 18.6 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఇక రంగారెడ్డి జిల్లా మెయినాబాద్ లో 14 డిగ్రీల అత్యల్ప ఉష్ణోగ్రత నమోదైంది. రాజేంద్రనగర్, మౌలాలి ప్రాంతాల్లో కూడా ఉష్ణోగ్రతలు పడిపోయాయి. ఇదే సమయంలో రాష్ట్రంలో కొన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రతల్లో గణనీయ మార్పులు ఉంటున్నాయి. పలు ప్రాంతాలు పగటి పూట తీవ్ర వేడి, రాత్రి చలి వాతావరణం ఉంటోంది. హైదరాబాద్, ఖమ్మం వంటి ప్రాంతాల్లో పగటి పూట సాధారణం కంటే కొంత ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. మంగళవారం ఖమ్మంలో పగటిపూట సాధారణం కన్నా 3.8 డిగ్రీలు అధికంగా 35.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. అలాగే భద్రాచలంలో 1.7, హైదరాబాద్‌లో 1.3 డిగ్రీలు అధికంగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అయితే రాత్రి సైతం ఉష్ణోగ్రతల్లో తీవ్ర మార్పులు ఉంటున్నాయి. ఉత్తర దిశ నుంచి రాష్ట్రం వైపు గాలులు వీస్తుండటంతో చలి తీవ్రత పెరుగుతుందని అధికారులు చెబుతున్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణ వ్యాప్తంగా చలి గాలుల తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇక రాష్ట్రంలో పొడి వాతావరణమే ఉంటుందని అన్నారు. అక్టోబరు 31 వతేదీన తేలికపాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ముగియడంతో తెలంగాణలో క్రమంగా చలి పెరుగుతోంది. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఈ ఏడాది కూడా తెలంగాణలో మంచి వర్షాలు కురిశాయి. ఫలితంగా చెరువు, కుంటలు నీటితో కళకళలాడుతున్నాయి. ఫలితంగా నవంబర్ మాసం రాకముందే ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పడుతున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. అక్టోబర్ చివరి వారం నుంచే చలి తీవ్రత పెరిగింది. సాయంత్రం 6 గంటలు కూడా కాకుండానే చలి పెరుగుతోంది. ఉదయం పూట చాలా చోట్ల పొగ మంచు కమ్ముకుంటోంది.

## కాంగ్రెస్‌లోకి రాజగోపాల్‌రెడ్డి

- 27న రాహుల్‌గాంధీ సమక్షంలో చేరిక
- బిజెపికి రాజీనామా



**హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు :** తెలంగాణలో బిజెపికి షాక్ తగిలింది. మునుగోడు మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆ పార్టీకి రాజీనామా చేశారు. త్వరలో కాంగ్రెస్‌లో చేరనున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ మేరకు రాజగోపాల్‌రెడ్డి బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. 'రాష్ట్రంలో ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో వ్యతిరేకత ఉంది. ప్రజలు మార్పును కోరుకుంటున్నట్లు స్పష్టమవుతోంది. కెసిఆర్ కుటుంబ పాలన నుంచి తెలంగాణను విముక్తి చేయాలి. నా ఆశయం ఐదు వారాల్లో నెరవేరుతుందని భావిస్తున్నాను. బిఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయంగా ప్రజలు కాంగ్రెస్‌ను భావిస్తున్నారు. నేను ఏనాడూ పదవుల కోసం ఆరాటపడలేదు. తెలంగాణ ప్రయోజనాల కోసమే తపన పడ్డాను. ఈనెల 27న రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరనున్నట్టు ప్రకటించారు. 100 మంది బిఆర్ఎస్ నేతలు ఎంతో కష్టపడితే మునుగోడు ఉప ఎన్నికలో ఆ పార్టీ గెలిచింది. ప్రస్తుతం బిజెపి నాయకత్వం తీసుకుంటున్న కొన్ని నిర్ణయాల కారణంగా ప్రజల్లో నమ్మకం పోయింది. బిజెపి, బిఆర్ఎస్ ఒక్కటేనని ప్రజలు విశ్వసిస్తున్నారు. ఎల్బీనగర్ లేదా మునుగోడు టికెట్ ఇచ్చేందుకు బిజెపి సిద్ధపడింది. కానీ, ప్రజల అభీష్టం మేరకు కాంగ్రెస్‌లో చేరుతున్నా. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని సర్వేలు చెబుతున్నాయి. కాంగ్రెస్‌లో ఉంటేనే మీరు గెలుస్తారని ప్రజలు నాతో చెప్పారు. మళ్లీ మునుగోడు నియోజకవర్గం నుంచే పోటీ చేస్తా' అని వెల్లడించారు.

## నర్సాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థిగా సునీతా లక్ష్మారెడ్డి



**హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు :** నర్సాపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా మాజీ మంత్రి సునీతా లక్ష్మారెడ్డిని ఆ పార్టీ అధినేత కేసీఆర్ ప్రకటించారు. ఈ మేరకు ఆమెకు బుధవారం బీఫామ్ అందించారు. ప్రగతి భవన్‌లో నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డితో కలిసి బీఫామ్‌ను అందించారు. ప్రస్తుతం నర్సాపూర్ ఎమ్మెల్యేగా ఉన్న మదన్ రెడ్డికి వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ లోక్ సభ టిక్కెట్ ఇస్తానని కేసీఆర్ హామీ ఇచ్చారు. దీంతో మదన్ రెడ్డి నర్సాపూర్ సీటుపై వెనక్కి తగ్గారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ... మదన్ రెడ్డి తనతో పాటు మొదటి నుంచి పార్టీలో కొనసాగుతున్నారని, అతనితో తనకు మూడున్నర దశాబ్దాల అనుబంధం ఉందన్నారు. తనకు ఆప్తుడు, కుడిభుజం లాంటి వాడన్నారు. పార్టీ ఆలోచనలను గౌరవించి నర్సాపూర్ ఎన్నికలను తన భుజాలపై వేసుకొని సునీతా లక్ష్మారెడ్డిని గెలిపించే బాధ్యతను తీసుకున్నారన్నారు. ప్రస్తుతం కొత్త ప్రభాకర్ రెడ్డి ఎంపీగా కొనసాగుతున్న మెదక్ నుంచి మదన్ రెడ్డికి అవకాశమివ్వాలని పార్టీ నిర్ణయించిందన్నారు. మదన్ రెడ్డి మెదక్ జిల్లాలో అత్యంత ప్రజాదరణ కలిగిన నాయకుడు అన్నారు. ఆయన సేవలను పార్టీ మరింతగా వినియోగించుకోవాల్సి ఉందన్నారు. సునీతా రెడ్డికి నర్సాపూర్ బీఫామ్ ఇవ్వడం తనకు సంతోషాన్ని కలిగించిందన్నారు. చిన్న చిన్న సర్దుబాట్లు చేసుకుంటూ కీలక సమయంలో ముందుకు పోవడం ద్వారా మదన్ రెడ్డి తన ప్రతిష్ఠను మరింతగా పెంచుకున్నారన్నారు. అందుకు ఆయనకు అభినందనలు, ధన్యవాదాలు అన్నారు.

## సంపాదకీయం

# ఐదు రాష్ట్రాల్లోనూ సేమ్ సీన్

త్వరలో జరుగనున్న 5 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు ఆసక్తికరంగా మారాయి. పోలింగ్, ప్రచారం ఏమో గానీ టికెట్ల పంచాయితీ పార్టీలో చిచ్చు రాజేస్తోంది. ఈ టిక్కెట్ల వివాదం కేవలం ఒక పార్టీకి సంబంధించినది కాదు, దాదాపు అన్ని పార్టీల కథ. కానీ కాంగ్రెస్, బీజేపీలలో చాలా ఎక్కువ కనిపిస్తోంది. మధ్యప్రదేశ్‌లోనే కాకుండా రాజస్థాన్‌లోనూ టిక్కెట్ల పోరు కనిపిస్తోంది. ఇక్కడ కూడా టిక్కెట్ల రాకపోవడంపై ఆగ్రహించిన అభ్యర్థులు, వారి మద్దతుదారులు ఆ పార్టీకి వ్యతిరేకంగా గళం విప్పారు.మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలను పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ, కాంగ్రెస్ రెండూ దాదాపు అన్ని స్థానాల్లో తమ అభ్యర్థులను ప్రకటించాయి. అసెంబ్లీ ఎన్నికలకు ఇంకా కొద్ది రోజులే మిగిలి ఉన్నప్పటికీ టికెట్‌పై పోరు కొనసాగుతోంది. టికెట్ పొందిన నేతలు సంబరాలతో ప్రచారంలో దూసుకుపోతుంటే. టికెట్ కోల్పోయిన ఆశావాహులు రోడ్డెక్కిన నిరసన గళం వినిపిస్తున్నారు. వీధుల్లో నిరసనల పర్వం మొదలైంది. చాలా చోట్ల మద్దతుదారులు దిష్టిబొమ్మలను దహనం చేశారు.తిరుగుబాటు కాంగ్రెస్‌లోనే ఉందని కాదు.

కొన్ని సీట్లపై భారతీయ జనతా పార్టీలో కూడా వ్యతిరేకత కనిపిస్తోంది. ఇక్కడ, ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ సొంత జిల్లా సెహోర్‌లోని అష్టా స్థానంలో బీజేపీలో అసమ్మతి రాజుకుంది. ఇక్కడి నుంచి ఎమ్మెల్యే రఘునాథ్ మాలవ్య టిక్కెట్టును పార్టీ రద్దు చేసింది. దీంతో మనస్తాపానికి గురైన రఘునాథ్ మాలవ్య తన మద్దతుదారుల ముందు కన్నీరుమున్నీరుగా విలపించారు. అనేక స్థానాల్లో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. నిజానికి ముగ్గురు మంత్రులు సహా 29 మంది ఎమ్మెల్యేల టిక్కెట్లను బీజేపీ రద్దు చేసింది.మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్‌లో టిక్కెట్ల విషయంలో రచ్చ రాజస్థాన్‌లో బీజేపీకి అదే పరిస్థితి. రాజస్థాన్‌లో 124 మంది అభ్యర్థులతో కూడిన జాబితాను బీజేపీ విడుదల చేసింది. ఇక్కడ దాదాపు 24 సీట్లపై వివాదం నెలకొంది. టిక్కెట్లు రద్దయిన వారి మద్దతుదారులు లేదా టికెట్ రాని అభ్యర్థులు పార్టీపై నిరసన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం జైపూర్‌లోని విద్యాధర్ నగర్ స్థానం నుంచి ఎమ్మెల్యేగా ఉన్న నరపత్ సింగ్ రాజ్వీని చిత్తౌర్‌గఢ్ అసెంబ్లీ స్థానం నుంచి బీజేపీ పోటీకి దింపింది. రజ్వీకి టికెట్ రావడంతో చిత్తోర్‌గఢ్ సిట్టింగ్ ఎమ్మెల్యే చంద్రభాన్, ఆయన మద్దతుదారులు రెబల్స్‌గా మారారు. మూడు రోజులుగా చిత్తోర్ గఢ్ వీధుల్లో చంద్రభాన్ మద్దతుదారులు ఆందోళనలు చేస్తున్నారు.జైపూర్‌లోని విద్యాధర్ నగర్ స్థానం నుంచి ఎమ్మెల్యే రజ్వీ స్థానంలో దియా కుమారికి టిక్కెట్టు ఇచ్చారు. దియా కుమారికి టికెట్ దక్కడంపై రజ్వీ మద్దతుదారులు ఆగ్రహంతో ఉన్నట్లు సమాచారం. ఉదయ్‌పూర్‌లో తారాచంద్ జైన్‌కు టికెట్ రావడంతో ఆగ్రహించిన నగర డిప్యూటీ మేయర్ పరాస్ సింఘ్వీ మద్దతుదారులు భారీ ర్యాలీ చేపట్టారు. ఈ సమయంలో పరాస్ సింఘ్వీ తన మద్దతుదారుల మధ్య కూడా భావోద్వేగానికి గురయ్యారు. మరోవైపు టికెట్ కోతపై ఆగ్రహం వ్యక్తం చేసిన నేతల మద్దతుదారుల నుంచి రాజ్‌సమంద్ నుంచి భిల్వారా వరకు నిరసనలు, తోపులాటలు చోటుచేసుకున్నాయి.మధ్యప్రదేశ్‌లో తిరుగుబాటుతో ఇబ్బంది పడుతున్న కాంగ్రెస్‌కు రాజస్థాన్‌లో కూడా కష్టాలు తగ్గేలా కనిపించడం లేదు. ఇక్కడ కూడా చాలా స్థానాల్లో ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్‌కు తీవ్ర వ్యతిరేకత ఎదురవుతోంది. టికెట్ పంపిణీ తర్వాత, మధ్యప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు కమల్ నాథ్‌పై గరిష్ఠ వ్యతిరేకత కనిపిస్తోంది. కోపంతో ఉన్న ఆశావాహులు కమలనాథ్ ఇంటి ముందు బలప్రదర్శన చేస్తూ నిరసన వ్యక్తం చేస్తున్నారు. షుజల్‌పూర్ నుంచి రాంవీర్ సిక్వార్ స్థానంలో యోగేంద్ర సింగ్ బంటీని కాంగ్రెస్ అభ్యర్థిగా నిలబెట్టాలన్నది ఇక్కడి ప్రజల డిమాండ్. వేలాదిగా తరలివచ్చిన జనం.. పెద్ద పార్టీ నేతలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వచ్చే ఎన్నికల్లో పార్టీకి నష్టం కలుగుతుందని హెచ్చరించారు.

దీంతో అయా సీట్లపై నెలకొన్న ఉత్కంఠమధ్యప్రదేశ్ కాంగ్రెస్‌లో చాలా స్థానాల్లో తిరుగుబాటు ధ్వనులు కనిపిస్తున్నప్పటికీ, కొన్ని స్థానాల్లో మాత్రం పెద్ద ఎత్తున జరుగుతున్నాయి. వీటిలో కొన్ని సీట్లు? గోవింద్‌పురా సీటు విషయంలో దిగ్విజయ్ సింగ్‌పై మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు ఎదురుదాడికి దిగారు. ఇక్కడ, గోవింద్‌పురా నుండి దీప్తి సింగ్‌కు టికెట్ ఇవ్వాలని మహిళా కార్యకర్తలు డిమాండ్ చేస్తున్నారు. ఇక్కడ నుండి దిగ్విజయ్ సింగ్ మద్దతుదారుడు రవీంద్ర సాహును కాంగ్రెస్ పోటీకి దింపింది. రవీంద్ర సాహు ఆర్ఎస్ఎస్, బజరంగ్‌దళ్‌కు సన్నిహితుడని దీప్తి సింగ్ మద్దతుదారులు పేర్కొంటున్నారు.బద్‌నగర్ అసెంబ్లీ స్థానం నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే మురళీ మోర్వాల్ స్థానంలో రాజేంద్ర సింగ్ సోలంకీని కాంగ్రెస్ అభ్యర్థిగా నిలిపింది. దీంతో మురళి మద్దతుదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మురళి మద్దతుదారులు కమల్ నాథ్ ఇంటి వెలుపల నిప్పంటించుకోవడానికి ప్రయత్నించారు.ఇందులో అత్యంత ప్రజాదరణ పొందిన ప్రతిపక్షం శాంతి ధరివాల్‌ది. కాంగ్రెస్ ఇప్పటి వరకు రెండు జాబితాల్లో 78 మంది పేర్లను ప్రకటించగా, ధరివాల్‌కు టికెట్ దక్కలేదు. కోపంతో ఉన్న ధరివాల్ ఇటీవల మీడియా సమావేశం పెట్టి.. ఏకంగా సోనియా గాంధీ తీరునే తప్పుబట్టారు. ఆయన ప్రకటన సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతోంది. రాజస్థాన్ కాంగ్రెస్‌లో సంక్షోభం తలెత్తినప్పుడు సీఎం అశోక్ గెహ్లాట్‌కు అనుకూలంగా నిలబడిన నాయకుడు శాంతి ధరివాల్. రాజస్థాన్‌లో ఉన్నది అశోక్ గెహ్లాట్ అని, మరెవరో కాదని ఆయన బహిరంగగానే ప్రకటించారు. కాంగ్రెస్ అగ్రనాయకత్వంపై కూడా ధరివాల్ ప్రశ్నలు సంధించారు. ధరివాల్ పేరుపై సోనియా, రాహుల్ గాంధీ అభ్యంతరం వ్యక్తం చేసినట్లు సమాచారం.

# కాంగ్రెస్ కు బ్రహ్మరథం పడుతున్న ప్రజలు

**- తలకొండపల్లి మండలంలో కాంగ్రెస్ హవా**
**- కశిరెడ్డి ప్రచారానికి ప్రజల నుంచి మంచి స్పందన**

నాగర్ కర్నూల్ - ప్రభాత సూర్యుడు



పేద ప్రజలకు అండగా నిలిచేది కాంగ్రెస్ పార్టీ అని కల్వకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ కశిరెడ్డి నారాయణ రెడ్డి, సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితుడు, ఎఐసిసి కార్యదర్శి, కల్వకుర్తి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే శ్రీ చల్లా వంశీచంద్ రెడ్డి గార్లు అన్నారు. బుధవారం గడప గడపకు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల ప్రచారంలో భాగంగా తలకొండపల్లి మండలం పెద్దూరు తాండ, దేవునిపడకల్, పడకల్ గ్రామ పంచాయతీలలో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో వివిధ పార్టీలకు చెందినవందలాది మంది వివిధ పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ కండువాలు కప్పుకున్నారు. వారికి కశిరెడ్డి నారాయణరెడ్డి, చల్లా వంశీచంద్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. అనంతరం రామకృష్ణాపురంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నిటిని అమలు చేసే బాధ్యత తీసుకుంటుందన్నారు. కల్వకుర్తి నియోజకవర్గంలో ప్రజల నుండి అనుహ్యమైన స్పందన లభిస్తుందని, రాబోయే ఎన్నికల్లో కల్వకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుంది అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రచారానికి ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల పెద్ద ఎత్తున హాజరు కావడంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం వెల్లువిరిసింది. పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ గ్రామల్లో నిర్వహించిన ర్యాలీలకు ప్రజల నుండి మంచి స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

## జగిత్యాల జిల్లాకు
# కేంద్ర సాయుధ పోలీసు బలగాలు

**జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్**

జగిత్యాల -ప్రభాత సూర్యుడు



తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జిల్లా లో ప్రశాంత వాతావరణం లో ఎన్నికల నిర్వహణకు జిల్లా పోలీసు సిబ్బందికి సహాయంగా రెండు బీఎస్ఎఫ్ కంపెనీల కేంద్ర సాయుధ పోలీసు బలగాలు జిల్లా కి రావడం జరిగిందని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు.. బుధవారం ఈ సందర్భంగా కేంద్ర బలగాల అధికారులతో ఎన్నికల సమయం లో నిర్వహించాల్సిన విధుల పై జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన అన్ని విధుల్లో కేంద్ర బలగాలు జిల్లా పోలీసులతో కలిసి ఎన్నికల ముందు, పోలింగ్ రోజు, ఎన్నికల తరువాత ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నియంత్రించడమే లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందన్నారు. త్వరలో మరో ఆరు కంపెనీల కేంద్రం సాయుధ బలగాలు జిల్లాకు రావడం జరుగుతుందని వీరిని క్రిటికల్ పోలింగ్ స్టేషన్ లలో, రూట్ బందోబస్త్, మరియు మరియు కీలకమైన పాయింట్‌ల వద్ద సెంట్రల్ ఫోర్స్ సిబ్బందిని ఉంచడం జరుగుతుంది అన్నారు. సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరుగుతుందని అలాగే చెక్ పోస్ట్ దగ్గర పటిష్ట నిగా ఏర్పాటు చేసి ముమ్మరంగా వాహన తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.కేంద్ర బలగాలు ఉండడానికి సరైన వసతి ఏర్పాట్లు చేయాలని, వారితో కలిసి పని చేయాలని డిఎస్పీలను ఎస్పీ ఆదేశించారు. ఈ సమావేశం లో ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ లు ప్రభాకర రావు, భీం రావు, బీఎస్ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్లు దిపకార్, సునీల్ కుమార్ ,డిఎస్పీలు రవీంద్ర కుమార్ వెంకటస్వామి, రవీంద్ర రెడ్డి, టౌన్ ఇన్స్పెక్టర్ నటేశ్,ఎస్బీ ఇన్స్పెక్టర్ నాగేశ్వర రావు,ఆర్ఐ జానీమియా పాల్గొన్నారు.33 ఏండ్ల

# నర్సాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థిగా సునీతా లక్ష్మారెడ్డి

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

ఉమ్మడి మెదక్ జిల్లాలోని నర్సాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థిగా సునీతా లక్ష్మారెడ్డి పేరును సీఎం కేసీఆర్ ఖరారు చేశారు. ఈ మేరకు బుదవారం ప్రగతి భవన్‌లో సునీతా లక్ష్మారెడ్డి ఎమ్మెల్యే మదన్ రెడ్డితో కలిసి కేసీఆర్ చేతుల మీదుగా బీ–ఫామ్ అందుకున్నారు.సునీతా లక్ష్మారెడ్డి రాజకీయ నేపథ్యం.. కాంగ్రెస్ పార్టీ తరపున నర్సాపూర్ నియోజకవర్గం నుంచి 1999, 2004, 2009 ఎన్నికల్లో ఎమ్మెల్యేగా సునీతా లక్ష్మారెడ్డి గెలిచారు. 2009లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి మంత్రివర్గంలో చిన్ననీటి వనరుల శాఖ మంత్రిగా పని చేశారు. ఆ తర్వాత రోశయ్య మంత్రివర్గంలో కొనసాగారు. 2010లో కిరణ్ కుమార్ రెడ్డి కేబినెట్‌లో మహిళా శిశు, దివ్యాంగుల సంక్షేమం, స్వయం సహాయక సంఘాలు, ఇందిరా క్రాంతి పథం, పించన్ల శాఖ మంత్రిగా విధులు నిర్వర్తించారు. 2004 నుంచి 2009 వరకు శాసనసభ మహిళా శిశు సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్‌గా కొనసాగారు. 2014, 2018 అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన సునీతా లక్ష్మారెడ్డి, 2019, ఏప్రిల్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్ సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్నారు. అనంతరం మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా సునీతా లక్ష్మారెడ్డి నియామకం అయ్యారు.

# వీఆర్ కు మోపిదేవి ఎస్సై

అవనిగడ్డ -పభాత సూర్యుడు



మోపిదేవి మండలం కె కొత్తపాలెం కు చెందిన ముగ్గురు ఎస్టి మహిళలపై జరిగిన దాడి ఘటనలో స్థానిక ఎస్సై పై వేటు పడింది. ఎస్టి మహిళల పట్ల మోపిదేవి ఎస్ఐ సిహెచ్ పద్మ దురుసుగా ప్రవర్తించినట్లు వస్తున్న ఆరోపణలపై జిల్లా ఎస్పీ జాషువా స్పందించారు. మోపిదేవి ఎస్ఐ పద్మను వి ఆర్ కు బదిలీ చేసారు.

# ధరణి తో రైతులు తీవ్ర ఇబ్బందులు

**- వీఆర్వో, వీఆర్ఏ వ్యవస్థను పునరుద్దిస్తాం**
**- పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి**

జగిత్యాల -ప్రభాత సూర్యుడు

ధరణి తో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే వీఆర్ఏ,వీఆర్వో వ్యవస్థను పునరుద్ధరిస్తామని ,ధరణి సమస్యలను 4 నెలల్లో పరిష్కరిస్తామని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు..బుధవారంజగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రం సాధించుకున్నది కొలువుల కోసమా.. కొలువుల కోత కోసమా.. అని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.. 30 వేల నిరుద్యోగుల కొత్త ఉద్యోగాలను సీఎం కేసీఆర్ కొల్లగొట్టారని మండిపడ్డారు.. తెలంగాణ రాష్ట్ర సాధనంతరం బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి పోర్టల్ తోభూ సమస్యలు ఉత్పన్నమయ్యాయని ,దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,ధరణీ సమస్యలు లేని గ్రామమే లేదన్నారు..రాష్ట్రంలో లక్షలాది ధరణి దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని, ధరణి పై ఎన్నికల్లో కొట్లాడేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని తెలిపారు.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ధరణి సమస్యలను పరిష్కరించి, నూతన విధానాన్ని అమలు చేస్తామని ఎమ్మెల్సీ అన్నారు. రెవెన్యూ ట్రిబ్యునల్ ఏర్పాటు చేసి, 4 నెలల్లో ధరణి సమస్య పరిష్కారిస్తామన్నారు.దేశంలో సాగుకాలం రికార్డు తొలగించినరాష్ట్రం తెలంగాణనే అని అన్నారు..కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పటేల్, పట్వారి వ్యవస్థను మొదవుతుందని మంత్రి హరీష్ రావు వాఖ్యాలపై ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఘాటుగా స్పందించారు . అసలు పటేల్, పట్వారి వ్యవస్థకు ధరణికి ఏం సంబంధం అని ఎమ్మెల్సీ ప్రశ్నించారు..1983 –84 లోనే సీఎం కేసీఆర్ ఎమ్మెల్యే కాకముందే అప్పటి సీఎం తారక రామారావు పటేల్, పట్వారి వ్యవస్థను రద్దు చేశారని గుర్తు చేశారు. అప్పుడు నువ్వు ఎక్కడ ఉన్నావో ఆని హరీష్ రావు ను ఎద్దేవా చేశారు. ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, టిపిసిసి నాయకుడు బండ శంకర్, గజేంగి నందయ్య, కొత్తమోహన్ ,గాజుల రాజేందర్, కల్లేపెల్లి దుర్గయ్య, సర్పంచ్ గంగారెడ్డి, పుప్పాల అశోక్, ప్రేమ్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# కరువు జిల్లాగా ప్రకటించి ప్రతి రైతును ఆదుకోవాలి

**- ఎండిపోయిన పంటలకు తక్షణమే నష్టపరిహారం ఇవ్వాలి**

కౌతాళం -ప్రభాత సూర్యుడు:



కౌతాళం మండలం పొదలకుంట దగ్గర ఎల్ ఎల్ సి కాలువను, ఎండిన పంటలను మంత్రాలయం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ బాధ్యులు పాలకుర్తి తిక్కారెడ్డిబుధవారం పరిశీలించారు. రాష్ట్రంలో మాది రైతు ప్రభుత్వం అని చెప్పుకుంటున్న వైసిపి ప్రభుత్వం రైతులకు ఎందుకు సక్రమంగా సాగునీరు అందించడం లేదు అని కౌతాళం మండలం పొదలకుంట గ్రామం దగ్గర తుంగభద్ర ఎల్ ఎల్ సి సాగునీటి కాలువను చివరి ఆయకట్టకు నీరు అందక ఎండిపోయిన పంటలను మంత్రాలయం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ బాధ్యులు పాలకుర్తి తిక్కారెడ్డి పరిశీలించారు వారు పంటలను పరిశీలించి అనంతరం పాలకుర్తి తిక్కారెడ్డి మాట్లాడుతూ రైతులకు ఇంత అన్యాయం జరుగుతుంటే అధికారులు గాని, వైసీపీ ప్రభుత్వ నాయకులు గాని ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారు అర్థం కావడం లేదని రైతులు చాలా ఖర్చులతో పెట్టుబడి పెట్టి పంట కోత కోసే సమయంలో నీరు లేకపోవడం వల్ల చాలా పంటలు ఎండి పోతుంటే వైసిపి ఎమ్మెల్యే బాలనాగరెడ్డికి కనబడడం లేదా ఎల్ ఎల్ సి అధికారులకు కనపడటం లేదా అని వారు అన్నారు పంట ఎండిపోయి, నష్టపోయిన రైతులకు తక్షణమే వరి రైతులకు ఎకరాకు 50 వేలు, మిరప రైతులకు ఎకరాకు లక్ష యాభై వేలు, పత్తి రైతులకు ఎకరాకు 70 వేలు సహాయం చేసి ప్రభుత్వం ఆదుకోవాలని అలాగే నిలిచిపోయిన సాగు నీటి సరఫరా చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో భారీ ఎత్తున ఆందోళన చేస్తామని పాలకుర్తి తిక్కారెడ్డి హెచ్చరించారు ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు చేన్నబసప్ప దేని, తెలుగు రైతు జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటపతి రాజు, జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి కోట్రేష్ గౌడ్, రమేష్ గౌడ్, మైనార్టీ నియోజకవర్గ అధ్యక్షులు టిప్పు సుల్తాన్, టి ఎన్ ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శివమూర్తి, శివప్ప గౌడ్, డాక్టర్ రాజానంద్, పొదలకుంట సర్పంచ్ రంగస్వామి, హాల్వి హుసేని తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే
## మాగంటి గోపీనాథ్ పై కేసు నమోదు

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

జూబ్లీహిల్స్‌లో ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన బీఆర్ఎస్ నేతలపై ఈసీ సీరియస్‌అయింది. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, రహమత్ నగర్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి పై కేసు నమోదు అయింది. ప్రచారంలో నిబంధనలు ఉల్లం ఘించారంటూ ఈసీకి టిడిపి నేతలు ఫిర్యాదు చేసరు. ఎన్నికల ప్రచారంలో ఫ్లెక్సీలు, జెండాలు కట్టి నిబంధనలు ఉల్లంఘించారంటు ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ పై ఫిర్యాదు చేసారు. బోరబండ పీఎస్ లో ఎమ్మెల్యే మాగంటితో పాటు కార్పొరేటర్ సిఎన్ రెడ్డి పై పలు సెక్షన్ల కింద కేసు నమోదు అయ్యాయి. ఎమ్మెల్యే మాగంటి అధికార దుర్వినియోగం పాల్పడుతున్నారని ఈసీకి జూబ్లీహిల్స్ టిడిపి ఇన్ ఛార్జ్ జీవి నాయుడు ఫిర్యాదు చేసారు.

## ఈనెల 27 న
# ఐపిఎస్ ట్రైనీల పాసింగ్ అవుట్ పరేడ్

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

ఈ నెల 27 న నేషనల్ పోలీస్ అకాడమీ లో 75 వ బ్యాచ్ ఐపిఎస్ ల పాసింగ్ అవుట్ పరేడ్ జరగనుంది. 175 మంది ఐపిఎస్ శిక్షణ న పూర్తి చేసుకున్నారు. ఇండియాన్ ట్రైనీ ఐపీఎస్ లు 155, మరో 20 మంది ఫారిన్ ఐపీఎస్ లు శిక్షణ పూర్తి చేసుకున్నారు. 102 వారాలు పాటు శిక్షణ, అందులో మొదటి దశ పూర్తి చేసుకున్నారు. 75 ఐపిఎస్ బ్యాచ్ లో 34 మంది మహిళ ట్రైనీలు వున్నారు. అందులో 32 మంది ఇండియన్ ట్రైనీ ఐపిఎస్ , ఇద్దరు విదేశీయులు. రెండు తెలుగు రాష్ట్రాలకు 14 మంది ట్రైనీ ఐపిఎస్ లను కేటాయించారు. తెలంగాణ కు 9 మంది , ఏపీ కి 5 మంది ఐపిఎస్ లు కేటాయించారు. తెలంగాణా కు 3 మహిళ ఐపిఎస్ లు, ఏపీ కి ఒక్క మహిళ ఐపిఎస్ వస్తున్నారు. 155 మందిలో 102 ట్రైనీ ఐపీఎస్ లకు ఇంజనీరింగ్ బ్యాగ్రౌండ్ కలిగిన వారు . 25 ఏళ్ళు లోపు కలిగిన ట్రైనీ ఐపిఎస్ లు 9 మంది ఎంపిక అయ్యారు.

# పొంగులేటి బంధువు ఇంట్లో వాచ్‌లు స్వాధీనం

ఖమ్మం - ప్రభాత సూర్యుడు

మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బంధువు తుంబూరు దయాకర్ రెడ్డి ఇంట్లో 9750 వాచ్ లను ఎన్నికల అధికారులు సీజ్ చేసారు. అయన కుమార్తె వివాహానికి పంచగా మిగిలిన వాచీలు ఇక్కడ పెట్టమని పొంగులేటి వర్గీయులు అంటున్నారు. ఎన్నికలవేళ ఓటర్లను ప్రభావితం చేసేందుకు ఉపయోగిస్తారేమో అనే ఉద్దేశంతో వాచ్ లను సీజ్ చేసారు. వాచ్ ల విలువ సుమారు 39 లక్షలు ఉంటుందని అధికారుల అంచనా.

# ప్రజల మంచి కోరే పార్టీ బిఆర్ఎస్
## కారు గుర్తుకు ఓటేద్దాం... అభివృద్ధిని కొనసాగిద్దాం

చేవెళ్ల - ప్రభాత సూర్యుడు

మొయినాబాద్ మండలం ఎల్క గూడ, చందానగర్, గ్రామాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కాలే యాదయ్య ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మొయినాబాద్ మండలంలోని పలు గ్రామాల్లో బిఆర్ఎస్ అభ్యర్థి కాలే యాదయ్య ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటువేసి మరోసారి బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలని అన్నారు. కారు గుర్తుకు ఓటేస్తే మీకు మీరే వేసుకున్నట్టు మన ప్రభుత్వం వస్తుంది మనకు మంచి జరుగుతుంది. గతంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ మనకు ఇలాంటి అభివృద్ధి చేయలేదు మరి ఇప్పుడు కారు గుర్తుకు ఓటేసి మనమందరం చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య గెలిపించుకోవాలి అన్నారు.

# ప్రకృతి వైపరీత్యాల సమస్యలపై అభాండాలు సరికాదు

- శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

నల్లగొండ - ప్రభాత సూర్యుడు



ప్రకృతి వైపరీత్యాల సమస్యలపై అభాండాలు సరికాదని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. మేడిగడ్డ బ్యారేజీ అంశంలో కూడా జరుగు తున్నదని, ప్రతీ అంశాన్ని రాజకీయం చేయడమే కాంగ్రెస్ పార్టీ పని అని విమర్శించారు. నల్లగొండలోని తన నివాసంలో ఆయన మీడియాతో మాట్లాడారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అన్ని రంగాల్లో మొదటి స్థానంలో ఉందన్నారు. దేశానికే తెలంగాణ ఆదర్శంగా నిలిచిందని చెప్పారు. మళ్లీ కేసీఆర్ రావాలని, మూడోసారి ముఖ్యమంత్రి కావాలన్నారు. ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా ప్రజలు కేసీఆర్?నే నమ్ముతారని స్పష్టం చేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 స్థానాలను బీఆర్ఎస్ గెలుస్తుందని నమ్మకం వ్యక్తంచేశారు. ప్రస్తుత పరిస్థితులల్లో తనపై కూడా కొన్ని అవాస్తవాలను ప్రచారం చేస్తున్నారని, వాటిని నమ్మొద్దని సూచించారు. తాను ఏ పార్టీలో ఉంటే ఆ పార్టీ విజయం కోసమే పని చేస్తానని స్పష్టం చేశారు. కొన్ని కారణాల వల్ల కొంతమంది ఎమ్మెల్యేలు తనతో విడిపోవచ్చని, అయినా వారి విజయాన్నే కోరుకుంటున్నాని చెప్పారు. ఉమ్మడి జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో తనకు అభిమానులు, మిత్రులు ఉన్నారని.. బీఆర్ఎస్?ని, కేసీఆర్?నే గెలిపించాలని వారందరికి విజ్ఞప్తి చేస్తున్నానని చెప్పారు. ఈ వయస్సులో తాను పార్టీలు మారాల్సిన అవసరం లేదని వెల్లడించారు. పార్టీ ఆదేశిస్తే వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో తాను కానీ, తన కుమారుడు కానీ పోటీ చేస్తామన్నారు. అంతే కానీ పార్టీ మారేదిలేదని తెలిపారు. అవసరమైతే ఈ పార్టీ నుంచే ఇప్పుడే పోటీచేసే వాడినని చెప్పారు. పక్క పార్టీలోకి వెళ్లి పోటీచేయాల్సిన అవసరం లేదని వెల్లడించారు. కేసీఆర్ మాత్రమే తెలంగాణకు శ్రీరామరక్ష. తెలంగాణ బాగుండాలంటే కేసీఆర్ ఘన విజయం సాధించాలన్నారు.

# రోడ్డు ప్రమాదంలో నాలుగు కార్లు, బస్సు ఢీ
## పలువురికి గాయాలు



భువనగిరి - ప్రభాత సూర్యుడు : యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం, దండు మల్కాపురం వద్ద జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం జరిగింది. ముందుగా వెళుతున్న డిసిఎం సడెన్ బ్రేక్ వేయడంతో నాలుగు కార్లు, బస్సు ఢీకొన్నాయి. ఘటనలో పలువురికి స్వల్ప గాయాలు అయ్యాయి. స్థానికులు, పోలీసులు క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు.

## కేసిఆర్ పాలనలో
# అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా ఉన్నారు

- కేసిఆర్ సర్కార్ హ్యాట్రిక్ విజయం ఖాయం
- ప్రజలకు తెలుసు..కేసిఆర్ చెప్పింది చేస్తాడు బోధన్‌లో ఎమ్మెల్యేషకీల్ విజయం ఖాయం అయ్యింది..మెజారిటీ తేలాల్సి ఉంది
- మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి

బోధన్ - ప్రభాత సూర్యుడు



నిజామాబాద్ జిల్లా బోధన్ నియోజకవర్గం నవీపేట్ మండలంలో రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి వ్యక్తిగత కార్యక్రమం మీద బుధవారం తన బంధువుల ఇంటికి రాగా స్థానిక మీడియా ప్రతినిధులు ఆయనతో ముచ్చటించారు. తన తల్లి మరణానంతరం మొదటి సారి బయటకు వచ్చిన ఆయన అక్కడే మీడియాతో మాట్లాడారు. తాజా రాజకీయ పరిణామాలు,బిఆర్ఎస్ మేనిఫెస్టో పై ఆయన స్పందించారు.కేసిఆర్ గారి పాలనలో అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా ఉన్నారని మంత్రి వేముల పేర్కొన్నారు. కేసిఆర్ సర్కార్ హ్యాట్రిక్ విజయం ఎప్పుడో ఖాయమయ్యిందని అన్నారు. అస్తవ్యస్తమైన కరెంట్ తో తెలంగాణ ప్రజలు గోసలు పడ్డారని, దాన్ని దృష్టిలో పెట్టుకొని కేసిఆర్ గారు సుమారు లక్ష కోట్లతో కరెంట్ వ్యవస్థను గాడిలో పెట్టాడని తెలిపారు. రైతుకు 24 గంటల ఉచిత విద్యుత్, గృహ అవసరాలకు,పరిశ్రమలకు నిరంతరాయంగా నేడు కరెంట్ సరఫరా అవుతుందన్నారు. తెలంగాణ ప్రజలకు కరెంట్ కష్టాల బాధలు తొలగించింది కేసిఆరే అని మంత్రి స్పష్టం చేశారు. రైతుకు రైతు బంధు,రైతు భీమా,సాగునీరు,సకాలంలో ఎరువులు ఇచ్చి,కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతు బాంధవుడుగా నిలిచారని కొనియాడారు. నేడు తెలంగాణలో రైతులు తన పక్క పొలం రైతుతో దిగుబడిలో పోటీపడుతున్నారని అన్నారు. కేసిఆర్ సర్కార్ రైతుల కోసం చేస్తున్న కార్యక్రమాలు చూసి వ్యవసాయ రంగ నిపుణులు ఆశ్చర్యపోతున్నారని అన్నారు. 200రూ. ఉన్న పెన్షన్ ను 2వేలు చేసిన ఘనత కేసిఆర్ దే అని దాన్ని 5వేలకు పెంచుతామని చెప్పాడన్నారు. అట్లాగే భూమి ఉన్న వారికి రైతు భీమా యెట్లా వస్తుందో అట్లాగే తెల్ల రేషన్ కార్డులు కలిగిన భూమి లేని ప్రతి పేద కుటుంబానికి 5 లక్షల కేసిఆర్ భీమా ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. తెల్ల రేషన్ కార్డు కలిగిన వారికి గతంలో ఉన్న లిమిట్ ఎత్తివేసి కేసిఆర్ ఎంతమంది ఉంటే అంతమంది కుటుంబ సభ్యులకు 6కిలోల చొప్పున దొడ్డు బియ్యం అందిస్తున్నారని రానున్న రోజుల్లో కేసిఆర్ మళ్ళీ అధికారంలోకి వచ్చిన తర్వాత సన్న బియ్యం అందించనున్నట్లు తెలిపారు. అర్హురాలైన పేదింటి మహిళకు సౌభాగ్య లక్ష్మి పథకం కింద నెలకు 3వేల చొప్పున ఇవ్వనున్నట్లు చెప్పారు. అట్లాగే కేసిఆర్ గారు పేదల వైద్య ఖర్చులు దృష్టిలో ఉచుకుని 2లక్షలు ఉన్నదాన్ని మొదలు 5 లక్షలు ఆ తర్వాత 10 లక్షలు, ఇప్పుడు 15 లక్షలకు ఆరోగ్య శ్రీ కింద పెంచారని అన్నారు. ఏ కార్పొరేట్ హాస్పిటల్ లో అయిన 15లక్షల విలువైన ఉచిత వైద్యం పేదలకు అందుతుందని అన్నారు. కేసిఆర్ మేనిఫెస్టో అన్ని వర్గాల ప్రజలను హత్తుకునే సూపర్ డూపర్ మేనిఫెస్టో అని అన్నారు. కేసిఆర్ తెలంగాణ బాగు కోసం తాపత్రయ పడుతుంటే బీజేపీ,కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారం కోసం అడ్డమైన నిరాధార ఆరోపణలు చేస్తూ కేసిఆర్ గారిని విమర్శించే పని పెట్టుకున్నారని మండిపడ్డారు. 14 ఏళ్లు రాష్ట్ర సాధన కోసం పోరాడి, ప్రాణత్యాగానికి సిద్ధపడ్డ కేసిఆర్ ఒక వైపు ఉంటే..ఓటు కు నోటు కేసులో పట్టపగలు నొట్ల కట్టలతో దొరికిన దొంగ పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, తెలంగాణ కోసం రాజీనామా చేయమంటే అమెరికా పారిపోయిన బీజేపీ కిషన్ రెడ్డి మరోవైపు ఉన్నారని అన్నారు. తెలంగాణ ప్రజలు విజ్ఞులని వారికి మంచి చేసే వారు ఎవరూ.. అధికారం కోసం మోసపు హామీలతో వచ్చే వారెవరో బాగా తెలుసన్నారు. కేసిఆర్ ను వ్యక్తిగతంగా విమర్శిస్తున్న రేవంత్ రెడ్డి,కిషన్ రెడ్డి ఆయన కాలిగోటికి కూడా సరిపోరని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసిఆర్ చెప్పింది చేస్తాడని ప్రజలకు నమ్మకముందని కళ్యాణ లక్ష్మి, కేసిఆర్ కిట్,రైతు బంధు,బీమా లాంటి ఎన్నో మానవీయ కోణ పథకాలు ఆయన హామీ ఇవ్వకుండానే పేదలను దృష్టిలో పెట్టుకొని ప్రవేశ పెట్టి అమలు చేశారన్నారు. తెలంగాణ ప్రజలు ఎప్పుడూ కేసిఆర్ ను కడుపులో పెట్టుకొని కాపాడుకుంటారని ధీమా వ్యక్తం చేశారు.బోధన్ లో ఎమ్మెల్యే షకీల్ విజయం ఖాయం అయ్యిందనీ మొన్నటి వరకు 25వేల మెజార్టీ వస్తుందని అనుకున్నాం కానీ కేసిఆర్ గారి మేనిఫెస్టో తర్వాత 50 వేల మెజారిటీ వస్తుందనే నమ్మకం ఉందన్నారు. విజయం ఖాయం అయింది కానీ మెజార్టీ తేలాల్సి ఉందన్నారు.బీజేపీ,కాంగ్రెస్ పార్టీల నేతలు ఎంత అరిచి గీ పెట్టినా తెలంగాణ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరనీ మంత్రి వేముల మరోమారు స్పష్టం చేశారు.

## బిజెపి కి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో
# చేరుతున్నా కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు



మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి బీజేపీకి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరుతున్నారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసారు. కెసిఆర్ కుటుంబ దుర్మార్గపు పాలన నుంచి తెలంగాణను విముక్తి చేయాలనే నా ఆశయం మరో ఐదు వారాల్లో నెరవేరు తుందని భావిస్తున్నాను. రాష్ట్రంలో ప్రభుత్వ వ్యతిరేకత తీవ్ర స్థాయిలో ఉంది. ప్రజలు మార్పును కోరుకుంటున్నట్టు స్పష్టమవుతోంది. ఏడాదిన్నర క్రితం తెలంగాణలో అధికార బీఆర్ఎస్ కు ప్రత్యా మ్నా యంగా ఎదిగిన బిజెపి, ఆ తర్వాత జరిగిన రాజ కీయ పరిణామాల్లో కొంత డీలా పడిందని అయన అన్నారు. ఇప్పుడు తెలంగాణ ప్రజలు అధికార బీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయంగా కాంగ్రెస్ ను భావిస్తున్నారు. అందుకే నేను కూడా తెలంగాణ ప్రజల ఆలోచనలకు అనుగుణంగా వ్యవహరించాలని నిర్ణయించుకున్నాను. తెలంగాణలో అవినీతి అరాచక నియంతృత్వ కుటుంబ పాలనకు చరమగీతం పాడే శక్తి భారతీయ జనతా పార్టీకే ఉందని భావించి 15 నెలల క్రితం నేను మునుగోడు ఎమ్మెల్యే పదవికి, కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిజెపిలో చేరిన విషయం అందరికి తెలిసిందే. గత ఏడాది అక్టోబర్ నెలాఖరున మునుగోడు అసెంబ్లీకి జరిగిన ఉప ఎన్నికల్లో ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిషా, బిజెపి జాతీయ అధ్యక్షులు నడ్డా ఆశీస్సులతో బిజెపి అభ్యర్థిగా పోటీ చేసి అధికార బీఆర్ఎస్ ను ఓడించినంత పని చేశాను. ఒక రాజకీయ యుద్ధం మాదిరిగా జరిగిన మునుగోడు ఉప ఎన్నికల్లో అధికార బీఆర్ఎస్ 100 మంది ఎమ్మెల్యేలు మరో వంద మంది ఇతర సీనియర్ నేతలను ప్రచారంలోకి దింపి వందల కోట్లు ఖర్చు చేసి, భారీ స్థాయిలో అధికార దుర్వినియోగానికి పాల్పడినప్పటికీ స్వల్ప తేడాతో నెగ్గి, నైతికంగా ఓడింది. మునుగోడు ఉప ఎన్నికల్లో నా విజయం కోసం ప్రయత్నించిన బిజెపి నేతలు కార్యకర్తలు శ్రేయోభిలాషులందరికీ మరోసారి ధన్యవాదాలు తెలుపుతున్నాను. అవినీతిలో మునిగిన కేసీఆర్ సర్కారుపై కేంద్రం చర్యలు తీసు కుంటుందన్న తెలంగాణ ప్రజల కోరిక నెరవేరక పోవడంతో రాష్ట్రంలో రాజకీయ సమీ కరణాలు మారుతూ వచ్చాయి. అధికార బి.ఆర్.ఎస్ కు ప్రత్యామ్నాయంగా బిజెపి ఎదగలేక పోవడంతో ఆ స్థానంలోకి కాంగ్రెస్ వచ్చింది. సకల జనుల పోరాటంతో సాకారమైన ప్రత్యేక తెలంగాణ పదేళ్ల కెసిఆర్ సర్కారు అరాచక పాలనతో గాడి తప్పింది. అధికార మార్పును కోరుకుంటున్న తెలంగాణ ప్రజల ఆలోచనలకు అనుగుణంగానే నేను కాంగ్రెస్ లో చేరాలని నిర్ణయించుకున్నాను. తప్పనిసరి పరిస్థితుల్లోనే బిజెపికి రాజీనామా చేస్తున్నాను. మునుగోడు ఉప ఎన్నిక ద్వారా నాకు నియంతృత్వ కేసీఆర్ సర్కారుపై యుద్ధం చేసే అవకాశం కల్పించిన బిజెపికి ధన్యవాదాలు. కెసిఆర్ సర్కారుపై యుద్ధం చేయాలని ప్రోత్సహించిన కేంద్ర మంత్రి అమిత్ షాకు నేను ఎప్పటికీ రుణపడి ఉంటాను. తెలంగాణ ప్రజల ఆలోచనల మేరకు పార్టీ మారాలని నేను తీసుకున్న నిర్ణయాన్ని బిజెపి పెద్దలు అర్థం చేసుకుంటారని ఆశిస్తున్నానని అయన పేర్కొన్నారు. నాడు కాంగ్రెస్ నుంచి బిజెపిలో చేరినా, నేడు బిజెపి నుంచి కాంగ్రెస్ లోకి మారుతున్నా లక్ష్యం మాత్రం ఒకటే. కేసిఆర్ కుటుంబ అవినీతి, అరాచక, అప్రజాస్వామిక పాలన నుంచి రాష్ట్రాన్ని విముక్తి చేయడమే. నేను ఏనాడూ పదవుల కోసం ఆరాటపడలేదు, తెలంగాణ ప్రయోజనాల పరిరక్షణ కోసమే తపన పడ్డాను. నియంత కెసిఆర్ పాలనను అంతమొందించేందుకు కాంగ్రెస్ లో చేరుతున్న నన్ను ఆదరించాలని రాష్ట్ర ప్రజలని కోరుతున్నానని అన్నారు.

## కోమటికుంటలో కాంగ్రెస్ పార్టీనుంచి
# బిఆర్ఎస్ పార్టీలో చేరిక



నాగర్ కర్నూల్ - ప్రభాత సూర్యుడు : లింగాల మండల పరిధిలోని కోమటికుంట గ్రామానికి చెందిన 100మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షుడు కొంగరి శ్రీకాంత్ తో పాటు 100 మంది బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జయంత్ రెడ్డి, పీ ఏ సీ ఎస్ ఛైర్మెన్ హన్మంతు రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే, డాక్టర్ గువ్వల బాలరాజు సమక్షంలో అచ్చంపేటలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువాలు వేసి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో అచ్చంపేటలో కాంగ్రెస్ పార్టీనీ ఓడించడమే తమ ముందున్న లక్ష్యమని, గువ్వల బాలరాజు హ్యాట్రిక్ గెలుపు కోసం తాము నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.

# గంజాయి స్వాధీనం

మేడ్చల్ - ప్రభాత సూర్యుడు : పేట్ బషీరాబాద్ : దూలపల్లి క్రాస్ రోడ్డు లో వాహన తనిఖీలు జరిగాయి. పుష్ప సినిమా తరహాలో కార్ లో రహస్యంగా గంజాయి సరఫరా చేస్తున్న నిందితులను పోలీసులు గుర్తించారు. కారు లో ప్రత్యేకంగా తయారు చేసి డిక్కిలో సీట్లు ప్రక్కన 41 నలభై ఒక్క ప్యాకెట్ లు 82 ఎనభై రెండు కిలోల గంజాయి అమర్చిన గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. సుచిత్ర సెంటర్ నుండి నిజామాబాదు వెల్తున్న కార్ ని దూలపల్లి లో ఆపి తనిఖీలు చేయగా 41 గంజాయి ప్యాకెట్లు బయటపడ్డాయి. నిందితుల నుండి కార్, రెండు సెల్ ఫోన్లు మరియు 41 ప్యాకెట్ ల ( 82 ఎణ ) గంజాయి స్వాధీనం చేసుకున్నారు.నిందితులు అమర్నాద్ ,,సంజీవ్ ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసారు.

# నర్సాపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే టికెట్ పై వీడిన సస్పెన్స్

మెదక్ - ప్రభాత సూర్యుడు : నర్సాపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే టికెట్ పై సస్పెన్స్ ఎట్టకేలకు వీడింది. నర్సాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థిగా సునీతా లక్ష్మారెడ్డి పేరు ఖరారయింది. నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డితో కలిసి సునీతా లక్ష్మా రెడ్డికి సీఎం కేసీఆర్ బీ ఫామ్ అందజేసారు.

Printed, Published and Owned by CHERUKU UPENDAR, Printed at Akshaya Printers, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, EDITOR CHERUKU UPENDAR, PUBLICATION at HAMSA PUBLICATIONS, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, E-mail: upendrabbk@gmail.com, RNI:TELTEL12215